విశాలాంధ్ర గుంటూరు జిల్లా

వైసీపీ కార్యాలయంలో విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర-మంగళగిరి : బైపాస్‌లోని వైసీపీ నగర కార్యాలయాన్ని శనివారం వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దుగ్గిరాలకు చెందిన పలువురు వైసీపీ ముఖ్య నాయకులు ఆయన్ని కలిశారు. మండలంలో పార్టీ పరిస్థితిని వారిని అడిగి తెలుసుకున్నారు. సార్వత్రిక ఎన్నికలలో పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. మండలంలో నిలిచిపోయిన వివిధ అభివృద్ధి పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని నాయకులు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన అభివృద్ధి పనులు పూర్తి చేయటానికి తమ వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, దుగ్గిరాల మండల వైసీపీ నాయకులు దానబోయిన వెంకటేశ్వరరావు(డీవీఆర్), షేక్ బాషా, రజినీకాంత్, పిల్లి రాఘవులు, జమ్ముల లోకేష్, సర్పంచులు గంగాధరరావు, అజాజ్లనూ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డిని నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర-మంగళగిరి : అంగన్‌వాడీలు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్క రించాలని కోరుతూ అంగన్ వాడీ యూనియన్ ఆధ్వర్యం లో జరుగుతున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి 33వ రోజుకు చేరింది. మంగళగిరి అంబేద్కర్ సెంట ర్‌లో సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు కుర్చీలు నెత్తి మీద పెట్టుకొని ప్రభుత్వా నికి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్ఎస్ ఛంగయ్య, ఎం.రవి, వై.కమలాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు హేమలత, రుక్మిణి, ఎం.మేరీ రోజమ్మ, స్వప్న పాల్గొన్నారు.

సోది అడిగిన అంగన్‌వాడీలు

విశాలాంధ్ర-తాడికొండ : తమ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్ప ర్లు చేస్తున్న నిరాహార దీక్ష శని వారానికి 33వ రోజుకు చేరింది. ప్రభుత్వం చర్చలు జరిపి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సోది అడి గారు. నాలుగు రోజుల్లో అంగన్ వాడీల సమస్య పరిష్కారం అవుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం కాలయా పన చేయకుండా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు, రైతు సం ఘం నాయకులు చింతల భాస్కరరావు, నాయకులు కె.జగన్ పాల్గొన్నారు.

గోదా అమ్మవారికి నిరాటోత్సవాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : సీతానగరం విజయ కీలాద్రి దివ్యక్షేత్రంపై ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం గోదా అమ్మవారికి నిరా టోత్సవాలు అభిషేకం శ్రీ వెంకటేశ్వర స్వామి, వారి మాస నక్షత్ర సందర్భంగా అభిషేక కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాలలో భాగంగా జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు, శకుంతల దంపతులు సీతానగరం గోష్టి గోదా అమ్మవారికి సారెను సమర్పించారు. భక్తులు అమ్మవారి సారె మహోత్సవంలో పాల్గొని గోదా దేవి అనుగ్రహాన్ని అందుకున్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-తెనాలి : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభించారు. శనివారం తెనాలి రామకృష్ణ కవి కళా క్షేత్రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు అచ్యుత సాంబశివరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ తెలుగువారి సంప్ర దాయమైన ముగ్గులను ప్రోత్సహించే నిమిత్తం పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎంతో ఉత్సాహంగా మహిళలు ఈ పోటీలలో పాల్గొన్నారు. గెలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్క మహిళకు కన్సొలేషన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో సంఘ సెక్రటరి భాస్కరుని ప్రసాద్, మాజేటి శారద, కొండవీటి పద్మావతి, మాలేపాటి తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వధువు గదికి రూ.5 లక్షలు విరాళం

విశాలాంధ్ర-గంపలగూడెం: పెనుగోలను శివారులో ఉన్న మిట్టగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపంలో నిర్మిస్తున్న వధువు గదికి పలువురు భక్తులు శనివారం రూ.5 లక్షలు దేవాలయ చైర్మన్ జొన్నల ప్రతాపరెడ్డికి అందజేశారు. విరాళం అందజేసిన భక్తులు మోటకట్ల వీరారెడ్డి, ధర్మపత్ని సీతారావమ్మ, మనుమడు శ్రీధర్ రెడ్డి ధర్మపత్ని రాధిక, ధీరజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భారత్ జోడో న్యాయ యాత్ర జయప్రదం చేద్దాం

పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి

విశాలాంధ్ర-గుంటూరు : రాహుల్ గాంధీ మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రలో ప్రతిఒక్కరూ భాగస్వాములై జయప్రదం చేయాలని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి పిలుపునిచ్చారు. భారత్ జోడో న్యాయ యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్లను గుంటూరులోని ఆయన నివాసంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా హక్కుకు భంగం కలుగుతున్నప్పటికీ మోదీ నోరు మెదపకపోవడం శోచనీయమని అన్నారు. ఆఖరికి పార్లమెంట్ సమావేశాలలో కూడా దీనిపై చర్చించేందుకు నిరాకరించడం దురదృష్టకరమని అన్నారు. ఈ నేపథ్యంలో దేశ ప్రజలకు న్యాయం జరగడం లేదనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేపట్టారని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు బీజేపీ ప్రభుత్వం అనుమతి నిరాకరించడం దుర్మార్గమని అన్నారు. గతంలో కూడా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ 4087 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారని గుర్తుచేశారు. దేశంలో నెలకొన్న వర్గ వివక్ష, సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంతటి పెద్ద పాదయాత్ర జరుగలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, అంబటి రత్తయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీమ్, చెన్నంశెట్టి సాంబశివరావు, సయ్యద్ జాని గోల్డ్, రామకృష్ణ, మల్లెల మోషే, ఇస్మాయిల్, రాజు, గోళ్ళ విజయ్, మీర్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

శారీరక ధారుడ్యంలో ఆటలది ప్రధాన పాత్ర: మేయర్

విశాలాంధ్ర-గుంటూరు : మానసిక ఒత్తిడిని తగ్గించించి శారీరక ధారుడ్యాన్ని అందించడంలో ఆటలు ప్రధాన పాత్ర పోషిస్తాయని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శనివారం బీఆర్ స్టేడియంలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే ముస్తఫాతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బౌలింగ్ చేయగా మేయర్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రోజువారీ పనిలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని ఇష్టమైన ఆటలలో పాల్గొనుట ద్వారా అధిగమించవచ్చునని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆటల ప్రాధాన్యతను గుర్తెరిగి ఆడుదాం ఆంధ్ర ద్వారా ప్రతిఒక్కరిని క్రీడలలో భాగస్వాములను చేస్తున్నారన్నారు. ఆడుదాం ఆంధ్ర ద్వారా స్థానిక క్రీడాకారుల ప్రతిభను లోకానికి చాటిచెబుతున్నారని, దేశంలో ఎక్కడాలేని విధంగా వార్డు/గ్రామ సచివాలయం నుంచే క్రీడలను రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్నారన్నారు. నగర పాలక సంస్థ ఉద్యోగులు కూడా క్రీడలలో పాల్గొనుట శుభపరిణామమని అన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగాలతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఆడాలనే కోరిక, ప్రతిభ ఉన్నా ఆడుకోడానికి అవకాశం రాని వారికి ఆడుదాం ఆంధ్ర మంచి వేదికగా నిలుస్తుందన్నారు. ప్రతిఒక్కరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మి శివ జ్యోతి, మేనేజర్ శివన్నారాయణ, ఎంహెచ్‌ఓ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

మేరీమాత మహోత్సవంలో నారా లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచనపల్లి ఆర్‌సీఎం ఆధ్వ ర్యంలో నిర్వహించిన మేరీమాత మహోత్సవాల్లో యువ నేత నారా లోకేష్ పాల్గొన్నారు. శనివారం సాయంత్రం కుంచనపల్లి గ్రామానికి వెళ్లిన లోకేష్‌కు మతపెద్దలు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ప్రార్థనల్లో పాల్గొన్న లోకేష్‌కు చర్చి ఫాదర్ ఆశీర్వచనం అందిం చారు. ఉండవల్లిలో ప్రముఖ బీసీ నేత వల్లభాపురం నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. ఈ సందర్భంగా రజకులు ఎదుర్కొంటున్న పలు వృత్తిపరమైన సమస్యలను నాగేశ్వరరావు లోకేష్ దృష్టికి తెచ్చారు. లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తాను చేప ట్టిన యువగళం పాదయాత్రలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా అధ్యయనం చేశానని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వం రజకులతోపాటు ఇతర చేతివృత్తుల వారికోసం ఆదరణ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందించిందని గుర్తుచేశారు. ఇందుకోసం రూ.964 కోట్లు వెచ్చించామని చెప్పారు. టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో రాబోయే ప్రజాప్రభుత్వం రజకులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు. మంగళ గిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రణాళికలు తమవద్ద ఉన్నాయని, ఇందుకు మీవంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మంగళగిరి నియోజకవర్గ తెలు గుదేశం పార్టీ సమన్వయకర్త నందం అబద్దయ్య, తాడేపల్లి మండల టీడీపీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతి బస్, గుంటూరు తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, కుంచన పల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగులు కోటేశ్వరరావు, కుంచనపల్లి జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, తాడేపల్లి మండల జనసేన పార్టీ ఉపా ధ్యక్షులు పసుపులేటి అశోక్, కుంచన పల్లి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బిరుదుగడ్డ రమేష్, గాదె వినయ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సంఘీభావం

న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 33 రోజులుగా శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న అంగన్‌వాడీలు తాము చెప్పినట్లు వినకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామంటూ సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరిం పులకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని లోకేష్ అన్నా రు. కండకావరంతో ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్న జగన్ సర్కారును ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బంగాళా ఖాతంలో కలిపేందుకు జనం సిద్ధంగా ఉన్నారు. ఒకవేళ అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించినా ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. మరో 3 నెలల్లో టీడీపీ-జనసేన నేతృత్వంలో రాబోయే ప్రజా ప్రభుత్వం ఉద్యో గాల్లో నియమిస్తుందని హామీ ఇచ్చారు.

200 కుటుంబాలకు సంక్రాంతి కానుక అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో టీడీపీ సీనియర్ నాయకులు కాట్ర గడ్డ మధుసూదన్ రావు సహ కారంతో శనివారం సాయంత్రం సుమారు 200 కుటుంబాలకు సంక్రాంతి కాను కను అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేశ్వరం పార్టీ అధ్యక్షులు ఈపూరి కోటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు అబ్రహం, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మన్యం సుబ్రహ్మ ణ్యం, తాడేపల్లి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు కామినేని సాంబశివరావు, కామినేని మౌనిక, టీడీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌టీఎఫ్ ఆర్థిక కార్యదర్శిగా సుధీర్ బాబు

విశాలాంధ్ర-గుంటూరు : కర్నూలు పట్టణంలో జరిగిన ఆలిండియా సెకం డరీ స్కూల్ టీచర్ ఫెడరేషన్(ఏఐఎస్ టీఎఫ్) సదస్సులో భాగంగా గుంటూ రు జిల్లాకు చెందిన సిహెచ్ జోసఫ్ సుధీర్ బాబు ఏఐఎస్‌టీఎఫ్ ఆర్థిక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల స్థాయి నుంచి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా, రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ గా, ఏపీ జేఏసీ సెక్రెటరీ జనరల్‌గా పనిచేసి నేడు ఏఐఎస్‌టీఎఫ్ ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికవడం పట్ల గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పెదబాబు, డీకే సుబ్బారెడ్డిలు హర్షం వెలిబుచ్చారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయుల, విద్యా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన సుధీర్ బాబు జాతీయస్థాయిలో కూడా జాతీయ విద్యా సంస్కరణలపైన, ఉపాధ్యాయ సమస్యలపైన, పాఠశాల విద్య, ఉపా ధ్యాయుల సమస్యలపైన అలుపెరుగని పోరాటం చేసి ఉపాధ్యాయుల విద్యా పరిరక్షణకు పాటుపడాలని, వారి అభిమానాన్ని చూరగొనాలని ఆకాంక్షించారు.

సంక్రాంతి కానుక ఏది జగన్ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు : బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 56వ డివిజన్ నెహ్రూనగర్ 2, 3 లైన్లలో శనివారం సాయంత్రం ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ వివరించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పేద మధ్యతరగతి ప్రజలు పండుగలు కూడా సంతోషంగా చేసుకోలేని స్థితిలోకి వచ్చారని, రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, కరెంట్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలో పెరుగుదలతో ఇబ్బందులు పడ్డారని అన్నారు. వచ్చే సంపాదనలో పన్నుల రూపంలో జగన్ రెడ్డి లాక్కునే విధంగా బాదుడు బాదుతున్నాడని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఏ పండుగ వచ్చినా పేద మధ్యతరగతి వారు పండుగను జరుపుకునే విధంగా వారి ఇంట్లోకి సరిపడా సరుకులను అందజేసేవారని, కానీ జగన్ రెడ్డి వచ్చాక వాటన్నిటిని నిలిపేసి వారిని పండుగగా చేసుకోకుండా దూరం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలం ముకుంద రావు, గుడిపల్లి వాణి, నవీన్, బత్తిన శంకర్, యర్రగొపు నాగేశ్వరరావు, యద్దాల రమేష్, శేషయ్య, రామకృష్ణ, గొడుగు శంకర్, అరవపల్లి శ్రీనివాస్, సావిత్రి, లోకేశ్వరి, కుమారి, సముద్రాల గణేష్, శేఖర్, రావణ్, మల్లికా, సుఫియా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : ఉద్యోగులను ప్రాధాన్యతా వర్గంగా గుర్తించి గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ లను అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యో గుల సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా మాట్లాడుతూ గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అధికారం వచ్చాక ప్రభుత్వం అమలు చేసిందా అని ఉద్యోగులను ప్రశ్నిస్తే కాదనే సమాధానం వస్తుందని, ఎన్నికల నగారా మోగుతున్న వేళ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను, పీఆర్సీ బకాయిలను, సరెండర్ లీవులను, మెడికల్ రియంబర్స్‌మెంట్ ఉద్యోగులకు చెల్లించాలని కోరారు. అలాగే 12వ వేతన సవరణ కమీషన్ వేసి నెలలు గడుస్తున్నా వారు బాధ్యత తీసుకుని పని మొదలుపెట్టలేదని, మధ్యంతర భృతి ప్రకటన కూడా ప్రభుత్వం చేయలేదన్నారు. ఉద్యోగులు, పెన్షనర్స్ కుటుంబాలను ప్రభుత్వం ప్రాధాన్యతా వర్గంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిముల్లాషాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై కక్షపూరిత చర్యలు దుర్మార్గం

విశాలాంధ్ర-గుంటూరు : తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై ముప్పై మూడు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు, బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గమైన చర్య అని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గుంటూరు కలక్టరేట్ ఎదుట జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా జనసేన శ్రేణులు శనివారం సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ అంగన్‌వాడీలందరూ పేద, దిగువ, మధ్యతరగతి ప్రజాలేనన్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు. చాలీచాలని జీతంతో కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో అంగన్‌వాడీల జీవితాలున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పెద్ద మనసుతో అర్థం చేసుకొని జగన్ రెడ్డి పరిష్కరించాలన్నారు. పంతాలకు, పట్టింపులకు పోయి వారి జీవితాలతో చెలగాటమాడొద్దని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీ సమ్మె వెనుక రాజకీయ పార్టీలు ఉన్నాయనటం సజ్జల రామకృష్ణ రెడ్డికి తగదన్నారు. సమ్మె వెనుక అంగన్‌వాడీల వేదన, జీవన పోరాటం ఉందన్నారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం అడగటం సజ్జల దృష్టిలో పెద్ద తప్పుగా ఉందని మండిపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు జగన్ రెడ్డి అసమర్ధ, అవినీతి, దుర్మార్గపాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. గద్దెని ఎక్కించిన వారికి ఆ గద్దెని దించటం కూడా బాగా తెలుసున్న విషయాన్ని ముఖ్యమంత్రి ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిదన్నారు. ఇప్పటికైనా అంగన్‌వాడీల న్యాయసమ్మతమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో పండగ అనంతరం ఉద్యమాన్ని తీవ్రస్థాయిలో చేపడతామని ఆళ్ళ హరి హెచ్చరించారు. కార్యక్రమంలో రెల్లి యువనేత సోమి ఉదయ్ కుమార్, జనసేన నాయకులు గద్దం రోశయ్య, గుర్రాల ఉమ, రాజేష్, వెంకట్, సీఐటీయూ నాయకులు కె.వెంకటేశ్వర్లు, ముత్యాలరావు, ఉద్యమ నాయకురాళు ్ళ రాధా, వెంకాయమ్మ, జెర్సీ, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లల సంర క్షణ కేంద్రంలో(డే కేర్ సెంటర్) ఉన్న పిల్లలపై పలు వురు ఆచార్యులు, వారి తల్లిదండ్రులు భోగి పండ్లు పోసి వారిని ఆశీర్వదించినట్లు పిల్లల సంరక్షణ కేంద్రం ఇన్‌చార్జ్ పి.మానసవీణ తెలిపారు. సంక్రాంతి పండుగలో మొదటి రోజు వచ్చే భోగి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని చిన్న పిల్లలపై భోగి పండ్లు పోయటం వలన వాటిలో ఉండే ఔషధ గుణాలు పిల్లలకు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచుతాయని ప్రజలు విశ్వసిస్తారని ఆమె అన్నారు.

ముగ్గుల పోటీలు: కేఎల్‌యూ మహిళా డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ కనబరిచిన మహిళా సిబ్బందికి ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రధానం చేశారు. మహిళా డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాల లోనే కాకుండా గృహ నిర్వహణ, భారతీయ సంప్రదాయా లు ప్రతిబింబించే విధంగా తెలుగువారి ముఖ్య పండగ సంక్రాంతి పండుగను ఆచరించడంలోనూ వారిదే పై చెయ్యి అన్నారు. కేఎల్‌యూలోని మెకానికల్ బ్లాక్ వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళా అధ్యాపకులు సిబ్బంది సుమారు 150 మంది పాల్గొని ముగ్గులను వేసి కనువిందు చేశారు. వివిధ రంగులతో రంగవల్లులను అలంకరించి గొబ్బెమ్మలను పెట్టారు. న్యాయనిర్ణేతలుగా పాల్గొని మహిళా డెవలప్‌మెంట్ సెల్ సభ్యులు బహుమ తులను ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి డాక్టర్ సిహెచ్ రాధిక రాణి, డాక్టర్ డి నాగమల్లేశ్వరి, డాక్టర్ స్మిత చౌదరిలు సొంతం చేసుకోగా, ద్వితీయ బహుమతి కె.శంకరి, ఏ.భాను ప్రియాంకలు గెలుచుకున్నారు. వర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వైస్ ఛాన్సులర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్టర్ డాక్టర్ కె.సుబ్బారావు పాల్గొని మహిళా అధ్యాపకులను, సిబ్బందిని అభినందించారు.

అంగన్‌వాడీల పోరాటానికి సీనియర్ జర్నలిస్టుల సంఘీభావం

విశాలాంధ్ర-తాడేపల్లి : అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్డ్ బెనిఫిట్స్, పెన్షన్ తదితర సమస్యలు పరిష్కరించాలని అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె శనివారం 33వ రోజుకు చేరుకుంది. తాడేపల్లి మండలం కేంద్రం నులకపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సీనియర్ జర్నలిస్టు ఉన్నం వెంకటేశ్వర్లు, ఆయన సహచర జర్నలిస్ట్ మరొకరు సందర్శించి వారి పోరాటానికి భారతీయ సంప్రదా యంతో సంఘీభావం తెలిపారు. సంక్రాంతి పండుగ సంప్రదాయ పిండి వంటలైన అరెసలను సమ్మె శిబిరంలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ పోరాటం జయప్రదం అవుతుందని, మీ పోరాటానికి విశాలమైన ప్రజల మద్దతు ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సీపీఎం పట్టణ కార్య దర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టె కరుణాకరరావు, సోలా ముత్యాలరావు తదితరులు మద్దతు తెలిపారు. ఈ సమ్మెకు ఏపీ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సరళ, తబితా, కిరణ్మయ్, మాణిక్యం, శ్రీదేవి, భవాని, సుజా త, లక్ష్మి, శోభా, వరలక్ష్మి, ఫాతిమా, మాధురి నాయకత్వం వహించారు.

18న బీసీ బహిరంగ సభ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో గుంటూరు జిల్లా అధ్య క్షులు పారేపల్లి మహేష్, నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాస్, మంగళగిరి పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన బీసీ సంకల్ప సభ భారీ బహిరంగ సభ నిర్వహించ నున్నట్లు తెలిపారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువతరానికి దిశా నిర్దేశంగా బీసీలు హక్కులు, బీసీలు కోల్పోతున్న రాజ్యాధికారాన్ని గురించి తెలియజేసి బీసీల సత్తా ఏంటో చాటేందుకు ఈ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నామని, నేతన్న సర్కిల్ నుంచి బైక్ ర్యాలీతో సభా ప్రాంగణానికి చేరుకుంటామన్నారు. ఈ సభకు అన్ని కుల సంఘం నాయకుల్ని ఆహ్వానించామని ప్రతి ఒక్క కులంలో జరుగుతున్న లోటు పాట్ల గురించి చర్చిస్తామని మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి గౌడ్, అలా శివాజీ యాదవ్, మంద్రు సత్యనారాయణ, కాట్రు ధనుంజయ్, మాదు నాగదుర్గ, మాధు వెంకటేశ్వరరావు, జి.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అదరగొడుతున్న క్రీడాకారులు

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 పోటీలు క్రీడాకారుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. అబ్బురపరిచే బ్యాటింగ్, బౌలింగ్‌తో క్రీడాకారులు అదరగొడుతున్నారు. ఐదవ రోజైన శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 12 జట్ల మధ్య 6 మ్యాచ్‌లు జరిగాయి. కేబీసీ యూత్ వర్సెస్ మచ్చ సీసీ మధ్య జరిగిన మ్యాచ్‌లో కేబీసీ యూత్ విజయం సాధించింది. రైజింగ్ స్టార్స్ వర్సెస్ గ్లాడియేటర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రైజింగ్ స్టార్స్ జట్టు గెలుపొందింది. పార్క్ రోడ్ లెవెన్ వర్సెస్ పెరియార్(ఉండవల్లి) మధ్య జరిగిన మ్యాచ్‌లో పార్క్ రోడ్ లెవెన్, థీమ్స్ వర్సెస్ బాప్టిస్ట్ క్రికెట్ యూత్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బాప్టిస్ట్ క్రికెట్ యూత్ జట్టు, ఆంధ్ర బుల్లెట్స్(ఈమని) వర్సెస్ సీకే మార్నింగ్ క్రికెట్ ఫ్యామిలీ(మంగళగిరి టౌన్)ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర బుల్లెట్స్ జట్టు, రైడర్స్ లెవెన్ వర్సెస్ ఎన్టీఆర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రైడర్స్ లెవెన్ జట్లు విజయం సాధించాయి. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిని మేనిఫెస్టోలో చేర్చాలి

విశాలాంధ్ర-మంగళగిరి : అన్ని రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికల మేనిఫెస్టోలో మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలుగా అభివృద్ధి చేస్తామంటూ హామీని చేర్చాలని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు, 100 పడకల ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ కేవీఎస్ సాయి ప్రసాద్ అన్నారు. గత 25 సంవత్సరా లుగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి విషయంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు. శనివారం కంప్యూటర్, ఇనుప సామాగ్రిని ప్రముఖ ఆడిటర్ దామర్ల నరసింహారావు సతీమణి నాగమణి సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందజేశారు. డాక్టర్ వంశీ మాట్లాడుతూ మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారని, ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చుతామని చెప్పారని అన్నారు. డాక్టర్ గీతా పద్మజ మాట్లాడుతూ మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని తాము కూడా పోరాడుతున్నామని అన్నారు. సీపీఎం నాయకులు చెంగయ్య, రవి, బాలకృష్ణ, నాగేశ్వరరావు, బాలకృష్ణ మాస్టర్ రాజేష్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు స్నేహా రాజ్, సీనియర్ అసిస్టెంట్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

గడవర్తి సుబ్బయ్య మృతికి సంతాపం

విశాలాంధ్ర-తెనాలి : మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ గడర్తి సుబ్బయ్య మృతికి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సంతాపం తెలిపారు. శనివారం ఆయన స్వగృహానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా అక్కడకు వచ్చిన వారితో మాట్లాడుతూ గడవర్తి సుబ్బయ్య ప్రజా సేవలో ఎప్పుడూ నిమగ్నమై వుండేవారని, ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ వారికి సహాయ సహకారాలు అందించేవారని ఆయన మృతి పేదప్రజలకు తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని పెద్దమద్దూరు వద్ద హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అమరావతి నుంచి తుళ్లూరు వెళ్ళటానికి రోడ్డును, పెద్ద మద్దూరు వద్ద వంతెన అత్యవసరమని భావించి రూ.44 కోట్లతో ఎన్‌డీబీ నిధులను మంజూరు చేయించామనిన్నారు. బ్రిడ్జికి కావాల్సిన 5 ప్రధాన పిల్లర్లలో 5 నిర్మించారు. మిగిలిన భాగం త్వరగా పూర్తి చేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని గుత్తేదారుడుని, ఆర్అండ్‌బీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈఓపీఆర్డీ రవికుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత భారత్ సంకల్పయాత్ర మండలంలోని తెల్లవాడు, కంభంపాడు గ్రామాలలో శనివారం నిర్వహించారు. ఈఓపీఆర్డీ రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు మరింత చేరువగా సమకూర్చాలనే ముఖ్యఉద్దేశంతో ఈ సంకల్ప యాత్రకు మోదీ శ్రీకారం చుట్టారని తెలియజేశారు. అనంతరం వికసిత భారత్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడం రమేష్, వైద్యాధికారి దీపిక మంజూష, పంచాయతీ కార్యదర్శులు చెన్నారావు, ప్రభుకుమార్, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పగడాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని లేమల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆలా వెంకటేశ్వరరావు మరణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. అనంతరం మండలంలోని వైకుంఠపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కుమ్మరి అమృతయ్య అనారోగ్యంతో శనివారం మరణించగా వారి భౌతికకాయానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. తదనంతరం మండలంలోని పెద్దమద్దూరు గ్రామంలో బాలయేసు దేవాలయం తృతీయ సంవత్సర వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలలో శాసనసభ్యులు నంబూరు శంకరరావుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ఉచిత తాగునీటి సౌకర్యం

విశాలాంధ్ర-వినుకొండ: డిపోలో అసిస్టెంట్ మేనేజర్(పి)గా విధులు నిర్వహిస్తు స్వర్గస్తులైన ముంద్రు విజయరాజకుమార్ జ్ఞాపకార్థం వారి జయంతి సందర్భంగా శనివారం వారి కుటుంబ సభ్యులు బస్టాండ్‌లో ప్రయాణికులకు తాగునీరు సౌకర్యార్థం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. స్థానిక డిపోమేనేజర్ బి.కోటేశ్వరరావు నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్టాండ్‌లో ప్రయాణికుల అవసరార్థం ఉచిత తాగునీటి సౌకర్యం కల్పించిన విజయరాజకుమార్ సతీమణిని, కుటుంబసభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

విశ్వ సాయి విద్యార్థిని విజయకేతనం...

విశాలాంధ్ర-వినుకొండ: ఆల్ ఇండియా లెవెల్‌లో జరిగిన సీఎంఏ ఫౌండేషన్ కోర్సులో వినుకొండలో మొట్టమొదటిసారిగా విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థిని పబ్బిశెట్టి వెంకట సాయి స్నేహ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా శనివారం కళాశాల మేనేజ్మెంట్ విద్యార్థిని తల్లిదండ్రులను పరీక్షలో ఉత్తీర్ణత సాధించుటకు కృషిచేసిన అధ్యాపకులను అభినందిస్తూ ఆ విద్యార్థినికి ఆశీస్సులు అందించారు. ఈ విద్యార్థిని సిఇసి మొదటి, రెండు సంవత్సరాల్లో కూడా స్టేట్ ర్యాంకు సాధిస్తూ టౌన్ ఫస్ట్ సాధించిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస శర్మ, ప్రిన్సిపాల్ శ్రీవల్లి పావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఈ.సీ అధ్యాపకులు తాతా దుర్గా సాయి ప్రసాద్, లంకా మానస, ఇంగ్లీష్ అధ్యాపకులు పోక హనుమంతరావు, సీనియర్ ఫ్యాకల్టీ బి.రాఘవేంద్రరావు, డాక్టర్ కె.రామారావు, భారతి, సుహాసిని, శ్రావణి, విద్యార్థిని తండ్రి పబ్బిశెట్టి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ కళాశాలలో సీఈసీ చదవగోరు విద్యార్థులకు ఇంటర్మీడియట్‌తో పాటుగా సీఎంఏ ఫౌండేషన్ కోచింగ్ అందిస్తారని తెలియజేశారు.

కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా రొటేరియన్ పానకాల రాంబాబు వారి సంస్థ పీవీఎల్ ఎంటర్‌ప్రైజెస్‌లో పనిచేస్తున్న కార్మికులకు రూ.50 వేల విలువగల దుస్తులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు కాపు వెంకటరావు మాట్లాడుతూ యజమాని కార్మికుల ఐక్యత సంస్థ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. హాజరైన క్లబ్ డైరెక్టర్లు కందిమళ్ల అంజి బాబు, తాళ్ల అంజిరెడ్డి, గల్లా సాంబశివరావు, హరిదాసుల శ్రీనివాస రావు, కొల్లా శివ ప్రసాద్, తోటకూర వెంకటనారాయణ, సంస్థ యజమాని, రోటరీ క్లబ్ సభ్యుడు పానకాల రాంబాబుని అభినందించారు. కార్యక్రమం కార్యదర్శి ఆళ్ల వేమన రెడ్డి వందన సమర్పణతో ముగిసింది.

మండల యువజన అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గికి చెందిన శెట్టిపల్లి వెంకటేశ్వర్లు(వెంకటేష్) ఏపీ కాపు తెలగ బలిజ ఉప కులాల జేఏసీ దుర్గి మండల యువజన అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్ నాయుడు వెంకటేశ్వర్లుకు నియామక పత్రం అందజేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘం సమస్యలపై పోరాడతానని అన్నారు. నాకు ఈ బాధ్యత అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్వర్లు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల తరువాత వైసీపీ గల్లంతు: ప్రత్తిపాటి



విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఎన్నికల తర్వాత వైసీపీ అడ్రెస్ గల్లంతు కావడం... జగన్ జైలుకు పోవడం ఖాయమని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అది గమనించే, తీవ్ర స్థాయిలో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతపై దృష్టి మళ్లించేందుకు జగన్ నానా అడ్డదార్లు తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో వేల కోట్లు వెనకేసుకున్న జగన్ అసలు రాజకీయాలు, ప్రజాసేవకే అనర్హుడన్నారు. ఆదివారం నుంచి పార్టీ ప్రారంభించనున్న పల్లె పిలుస్తోంది రా.. కదలి రా.. కార్యక్రమం సన్నాహాలపై సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబుపై వైసీపీ సర్కారు కక్ష సాధింపు చర్యలు, అక్రమ కేసులపై నిప్పులు చెరిగారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు జగన్ నిరంకుశ పాలనను జనం తరిమికొట్టే రోజు త్వరలోనే రానుందన్నారు. రూ.43 వేల కోట్ల దోపిడీపై సీబీఐ, ఈడీ 38 కేసులు పెడితే కనీసం కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న దొంగ జగన్ అని ఆయన ఎద్దేవాచేశారు. సీబీఐ కేసుల్లో వాయిదాలే ఊపిరిగా జగన్ రాజకీయజీవితం నడుస్తోందని, ఆ వాయిదాలు ఆగిపోయిన రోజే అతడి ఖేల్‌ఖతం అన్నారు. సీబీఐ కేసుల్లో ఇప్పటికే 3500 వరకు వాయి దాలు తీసు కున్నారని, ఇంకెంతకాలం దాక్కుంటారో చెప్పా లన్నారు. ఇదే సమయంలో 2004లో కేవలం రూ.1.73 కోట్లు కలిగిన జగన్ ఇప్పుడు రూ.4 లక్షల కోట్లకు అధిపతి ఎలా అయ్యాడో కూడా ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వాస్తవాల్ని మరుగునపడేసేందుకు, బాబాయి వివేకా హత్యకేసులో తమ్ముడు అవినాష్ అరెస్ట్ విష యంపై చర్చ జరగకుండా చూసుకునేందుకే కావాలనే జగన్ తన జేబు సంస్థ సీఐడీ ద్వారా చంద్రబాబును వేధి స్తున్నారన్నారు. సీఐడీ తప్పుడు కేసుల పేరు చెప్పి పేటీ ఎం బ్యాచ్‌తో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముగ్గుల పోటీల్లో మహిళలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : పట్టణంలో గల రఘురామ్‌నగర్‌లో సంక్రాంతి పర్వదిన సందర్భంగా అంగరంగ వైభవంగా కన్నా లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలను ప్రతిఒక్కరిని పలకరించి ముగ్గులను మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ తిలకించారు. ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతగా డాక్టర్ పోట్ల అరుణ కుమారి విచ్చేశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని మహిళా స్పందన బాగా వచ్చిందని ప్రస్తుతం మహిళలకు భారమైన నిత్యవసర సరుకులు కూడా ఈ ప్రభుత్వం రేట్లు నిర్ణయించడం విఫలమైందని గ్యాస్ ధర ఆకాశాన్ని అందుతుందని ప్రతి ఒక్కటి జగన్ రెడ్డి ప్రభుత్వం అమ్ముతుందని ఇసుక మద్యం అన్ని కూడా జగనే సొంతగా అమ్మటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పాలనలో ధరలన్నీ చాలా తక్కువ ఉన్నాయని, ఇప్పుడు చూస్తే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. తధనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి గద్దె భూలక్ష్మికి వాషింగ్ మిషన్ అందజేశారు. రెండవ బహుమతి మాధవి మిక్సీ, మూడవ బహుమతి మిక్సీ అందజేశారు. అదేవిధంగా పది బహుమతులు మిక్సీలు అందజేశారు. తరువాత పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకి వారిని ప్రోత్సహించడానికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త దరువూరి నాగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి యెల్లినేడి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అతుకూరి నాగేశ్వరరావు, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి జానీ బాబు, మాజీ తెలుగు రైతు కార్యదర్శి కుంద్రుకుంట రంగారావు, ఎన్ఆర్ఐ మాగులూరి భాను, టీడీపీ బెంగళూరు ఫోరం కన్వీనర్ లెనిన్, మైనార్టీ సెల్ కన్వీనర్ సయ్యద్ రాంబో బుడే, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు తోట, పట్టణ మహిళా అధ్యక్షులు యెల్లినేడి లక్ష్మీ తులసి, కంబాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మూసాపురంలో సంక్రాంతికి సై అంటున్న కోళ్లు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని మూసాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కోడిపందాల నిర్వహణకు ఏర్పాట్లు సంసిద్ధం చేశారు. ఒకవైపు ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కోడిపందాల నిర్వహణ నిషిద్ధమని చెబుతున్నప్పటికీ కొన్ని గ్రామాలు ప్రత్యేకంగా ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. సరదాగా ఆడే ఆటనే లక్షల్లో బెట్టులు కట్టి వందల సంఖ్యలో కోడి ప్రాణాలు తీసేందుకు జల్సా గాళ్ళు తయారయ్యారని జంతు ప్రేమికులు, స్థానిక ప్రజలు తెలిపారు. మూసాపురం గ్రామంలో గత సంవత్సరం నిర్వహించిన ప్రదేశంలోనే కోడి పందాలు నిర్వహించేందుకు సై అంటున్నారు. అదే ప్లేస్ అదే నాయకులు అదే గ్రామంలో కత్తి దూసేందుకు కోళ్లు సిద్ధంగా ఉన్నాయి. మండలం అంతా ఒక వ్యక్తి అయితే ఆ గ్రామానికి మరో ప్రత్యేకత ఉంది షాడో సర్పంచ్ నిర్వహణలో ఏం చేసినా ఆమె అనుమతితోనే గ్రామంలోకి ప్రవేశించాలి అధికారులైనా ఇంకెవరైనా అని ప్రజలు తెలుపుతున్నారు. గత సంవత్సరం డీఎస్పీ వచ్చి కోడిపందాల నిర్వహణ చూసి కూడా ఏమీ ఎరగనట్లు వెళ్లిపోయిన వైనం మూసాపురానికే సొంతం. నేడు ఆ గ్రామానికి వెళ్లి కోడిపందాల నిర్వహణ ఆపేందుకు కూడా పోలీసులు సహకరించడం లేదంటే అక్కడ నాయకులకు స్థానిక ఎమ్మెల్యే దగ్గర ఎంత పలుకుబడి ఉందో అర్థమవుతుందని మండల ప్రజలు తెలుపుతున్నారు. ఎవరెన్ని అడ్డంకులు పెట్టిన లైసెన్సు నాకు అవసరం లేదు నా జెండా నాకు లైసెన్స్ నేను ఆట ఆడించి తీరుతాను వచ్చే వారెవరు నన్ను ఎదిరించే వారెవరు అంటూ భీష్మించుకూర్చున్న స్థానిక నాయకురాలిపై చర్యలు తీసుకునేందుకు పోలీస్ యంత్రాంగం సైతం వెనకడుగు వేస్తుందని స్థానిక మండల ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. పబ్లిక్ ప్రదేశంలో కోడిపందాల నిర్వహణకు అవస రమైన స్టాల్స్‌ను ఏర్పా టు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా లక్షల్లో బెట్టింగులు కట్టించి పండగ రోజు జంతు ప్రియుల చేత కన్నీళ్లు పెట్టించేందుకు సిద్ధమవుతున్న కోడిపందాల నిర్వహణను అడ్డుకునేందుకు ఉన్నత అధికారులు చొరవ చూపాలని, అనుమతులు లేని కోడిపందాల నిర్వాహకురాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మా జెండాలే మాకు అనుమతులంటున్న నాయకులు

సీఐ వీరస్వామి వివరణ: కోడి పందాల నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేవు. ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు. మూసాపురంలో తమ సిబ్బందిని ఏర్పాటు చేశాం. ఎలాంటి స్టాళ్లు ఏర్పాటు చేయనీయకుండా తమ సిబ్బంది అందుబాటులో ఉంటారు. కనిపించకుండా పంట పొలాల్లో కోడిపందాలు నిర్వహిస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం.

సంక్రాంతి సంబరాల బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు : సంక్రాంతి పండుగ క్రాంతిని గుంటూరు నగరానికి నగర పాలక సంస్థ సంక్రాంతి సంబరాల ద్వారా తెచ్చిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం ఎన్టీఆర్ స్టేడియంలో గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న సంక్రాంతి సంబరాల బ్రోచర్‌ను మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, ఎమ్మెల్యేలు మద్దాలి గిరిధర్, మహ్మద్ ముస్తఫా, అధికారులు, ప్రతినిధులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. నగర మేయర్ అధ్యక్షతన జరిగిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే తెలుగు ప్రజలకు అత్యంత ముఖ్యమైన పండుగ అని, సంక్రాంతికి గ్రామీణ ప్రాంతాలలో జరిగే పండుగ శోభను నగర పాలక సంస్థ గుంటూరు నగర ప్రజలకు చేరువ చేసిందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి రైతు తన పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి అని, అటువంటి పండుగ గుంటూరు నగరంలో జరుగుతుందని, నగర ప్రజలు సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఆస్వాదిస్తారని కోరుకుంటున్నామన్నారు. మేయర్ మాట్లాడుతూ గత ఏడాది సంక్రాంతి సంబరాలను ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకున్నామని, ఈ ఏడాది కూడా అన్ని వయస్సుల వారిని అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. జీఎంసీ నుంచి కులమతాలకు అతీతంగా పవిత్ర రంజాన్, బక్రీద్‌లకు మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక చర్యలు, సెమి క్రిస్మస్ ఐక్యంగా జరుపుతున్నా మని, అలాగే సంక్రాంతి సంబరాలు కూడా ఉత్సాహపూరితంగా సాంప్రదాయ క్రీడలు కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రతి రోజు పండుగ వాతావరణం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ మాట్లాడుతూ తెలుగువారి ప్రధాన పండగ సంక్రాంతి అని, అటువంటి పండగ సంబరాలను నగరపాలక సంస్థ గుంటూరు నగ రంలో చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే సందడి వాతావరణంతో కూడి కుటుంబ సభ్యులు, మిత్రులు కలిసే పండుగ అని, అటువంటి పండ గను జీఎంసీ చేపట్టడం అభినందనీయ మని తెలిపారు.

నేటి, రేపటి సంబరాలు:

ఆదివారం భోగి సందర్భంగా ఉదయం 7 గంటల నుంచి సాంప్రదాయక సన్నాయి వాయిద్యాల స్వాగతం, భోగి మంటలు గంగిరెద్దుల విన్యాసాలు, చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోయుట సాయంత్రం 6 గంటల నుంచి జబర్దస్త్ ఇమ్మానుయెల్‌చే ఆనందోబ్రహ్మ కామెడీ, వెంకి మంకీ టాకింగ్ డాల్, జబర్దస్త్ ఆనంద్‌చే మిమిక్రి, డాన్స్, హాస్యవల్లరి, జబర్దస్త్ శాంతి స్వరూప్ ఆట పాట కామెడీ టానిక్, జబర్దస్త్ కిరణ్, వెరైటీ డ్రెస్సింగ్ డాన్స్, హేలోమేన్ షో, టు హెడ్స్ డాన్స్, ప్రముఖ మేజీషియన్ శ్యాం డోవ్ యాక్ట్ మ్యాజికల్ షో జరుగుతాయని తెలిపారు. సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి సినీ గాయని దామిని, మెలోడీ స్టార్ శ్రీకృష్ణ, ఆర్ఆర్ఆర్ ఫేం హారికా నారాయణ్, ఉమా నేహా, రవి జాకీ, డీటీఎస్ ఆనంద్‌లచే స్టార్ మ్యూజికల్ మస్తి డాన్స్ హంగామా జరుగుతాయని, నగర ప్రజలు సంబరాలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ సుందర రామిరెడ్డి, డీఈఈ మహ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

భవ్య దంపతి పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని వినుకొండ ఎన్ఎస్పీ స్థలంలో వినుకొండ చిన్న జీయర్ స్వామి నిలయం నిర్వాహకులు భవనాసి మల్లికా ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో భవ్య దంపతి పూజలు శ్రీ శ్రీ అహోబిల్లా రామా నుజ స్వామి దివ్య ఆశీస్సులతో నిర్వహిం చారు. ఈ పూజా కార్యక్రమాల్లో శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి పసుపు పూజ చేశారు. పసు పును వచ్చిన భక్తులకు దంపతులకు వాయి నంగా స్వామీజీ చేతుల మీదుగా అందజేశారు. లక్ష్మీనారాయణ స్వామి ఆశీస్సులు భక్తులకు బాగుండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ఈ పూజా కార్యక్రమాలు చేశామని, ప్రపంచ శాంతిని కోరుతూ ఈ పూజా కార్యక్రమాలు చిన్న జీయర్ స్వామి నిల యంలో ప్రతి సంవత్సరం కొనసాగుతున్నాయని అందులో భాగంగానే ఈ ధనుర్మాస పూజా కార్యక్రమాలు కూడా చేసినట్లు మల్లికా ప్రసాద్ పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాలకు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దంపతులు లీలావతి, వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాంజనేయ చౌదరి దంపతులు, కట్టా సుబ్బారావు దంపతులు హాజరయ్యారు. తమ సేవలు ఎప్పుడు తమకు అందిస్తామని సేకరించారు. పట్టణానికి చెందిన మహిళా దంపతులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వీపీ సౌత్ ఎస్సైగా డీవీ కొండారెడ్డి

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : నాగార్జున సాగర్ వీపీ సౌత్ ఎస్ఐగా డీవీ వెంకటకొండారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2018 బ్యాచ్‌కు చెందిన వెంకట కొండా రెడ్డి బాపట్లలో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఇప్పటి వరకు విజయపురిసౌత్ ఎస్ఐగా పనిచేసిన అనిల్ కుమార్ రెడ్డి బదిలీపై జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వెంకట కొండా రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. తన పరిధిలో ఎవరైనా నిషేధిత కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఎస్సై కోటయ్య బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి : దుర్గి పోలీసు స్టేషన్ ఎస్సైగా ఎస్.కోటయ్య శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్సైగా పనిచేసిన శివ డీసీఆర్బీకి వెళ్ళారు. దీంతో కోటయ్య పిడుగురాళ్లలో ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై దుర్గి ఎస్సైగా వచ్చారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు సమక్షంలో శనివారం వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముప్పరాజువారి పాలెం సర్పంచ్ నీమానూరు మాధవి శ్రీను, ముప్పరాజు రామారావు, ముప్పరాజు రామలింగయ్య (వైస్ ప్రెసిడెంట్), ముప్పరాజు రవి, గోరంట్ల అంజయ్య, ఐనీడి వెంకట్రావు. ముళ్ళమూరు శ్రీను, ముళ్ళమూరు వెంకటేశ్వర్లు, దేవరపల్లి పెదకాసయ్య, షేక్ మాబు సూబానీ, ఆటో కాలేశా, దాసరి లింగయ్య, కందుల ఏలయ్య, బోసుబోతులచిన్న లింగయ్య, ముప్పారాజు వెంకట్రామయ్య తదితరులను జీవీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, అన్ని వర్గాలను జగన్ రెడ్డి నమ్మించి మోసం చేశారని విమర్శించారు. జగన్ రెడ్డి సైకో పాలనకు చరమగీతం పాడేందుకు జనసేన-టీడిపి సంయుక్తంగా సిద్ధమైందని, ముప్పరాజు వారి పాలెం గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని గత తెలుగుదేశం పార్టీలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు లేవని అన్నారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారం రావాలని రానున్న ఎన్నికల్లో అరాచక వైసిపి పాలనకు తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు రాజకీయం ఎదుర్కోలేక ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గొడవలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నాడని అన్నారు. జనసేన టిడిపి శ్రేణులను ఎదుర్కొనే దమ్ము లేక పచ్చని పంట పొలాలపై వారి సైకో ఇజాన్ని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మీసాల మురళీకృష్ణ.డి.యల్.డి.ఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు. బచ్చి అంజి రెడ్డి, వంకలపాడు పేరయ్య.గంగినేని అంజయ్య బొట్ల అంజయ్య. సోమేపల్లి బ్రహ్మయ్య. ముంద్రు సుబ్బారావు.మరిది సురేష్.నంబులు గురునాథం, నక్క బుల్లిశ్వర్ రెడ్డి. బత్తుల సుబ్బారావుపాల్గొన్నారు.

తైక్వాండో విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరిగిన తైక్వాండో పోటీలు ఢిల్లీలో ఛత్రశాల్ స్టేడియంలో జరి గాయి. ఆంధ్రప్రదేశ్, తెనాలికి చెందిన 5గురు క్రీడాకారులు పాల్గొనగా వారు ఆరా ధ్యుల చరణ్, షేక్ తవ్‌సిక్ భాషా, పి.బెన్ని రాజశేఖర్‌లు 3 రజితాలు, టి.సత్యజశ్వంత్, ఎన్.జ్ఞాన తేజ 2 కాంస్య పత కాలు సాధించారు. వీరు తెనాలి కె.యస్.ఆర్. తైక్వాండో అకాడమి నుండి పాల్గొన్నారు. కె.వెంకటేశ్వరరావు, మద్దాలి శేషాచలం, కొత్త రామారావు క్రీడాకారులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

33వ రోజుకు అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక సురేష్ మహల్ రోడ్‌లో నిర్వహిస్తున్న అంగన్వాడి సమ్మె శనివారానికి 33వ రోజుకు చేరింది. ప్రభుత్వం అంగన్వాడీలను చర్చలకు పిలిచి ఈ సందర్భంగా వేతనాలు ఇప్పుడే పెంచమని జూలైలో పెంచుతామని చెప్పింది. అలాంటప్పుడు అసలు చర్చలకు ఎందుకు పిలిచినట్లు అని ఎఐటీయుసి, సిఐటీయు నాయకులు ప్రశ్నించారు. సమ్మె చేస్తున్న వారిని మధ్యలో ఇలా పిలిచి అవమానించడం తగదన్నారు. వేతనాలు పెంచే ఉద్దేశమే లేనప్పుడు అసలు చర్చలకు పిలవవలసిన అవసరం ఏముందని, గ్రాడ్యుటీ కోర్టులో పరిష్కారం కావాలి అన్నారు. ఒక సలహాదారుడు బయటకు వచ్చి అంగన్వాడీల ఓట్లు మాకు అవసరం లేదు అంటున్నారు. ఇప్పటివరకు అంగన్వాడీలు చాలా సహనంతో ఉన్నారు. పండగ తర్వాత తమ సత్తా చూపిస్తారు, ఎంత బెదిరించినా అంగన్వాడీలు లొంగిపోరు మీకు కచ్చితంగా ఫలితాలను ఇస్తారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా అధ్యక్షులు హనుమంత రెడ్డి, శివరామకృష్ణ , అంగలకుదురు ఆంజనేయులు, అంగనవాడి జిల్లా కోశాధికారి లక్ష్మీ ప్రసన్న, సెక్టార్ లీడర్లు దేవి, కృష్ణ కుమారి, జి పద్మ, జె. పద్మ సిహెచ్ గాయత్రి, నిర్మల, డి బీబులు, రంగలక్ష్మి హరిత నగరాజకుమారి బి శ్రీదేవి అంజలి పి ఉమాశంకరి, నాగజ్యోతి మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా కేసు వాదించిన రమణారెడ్డి

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది పీవీ రమణారెడ్డి లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా వినకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నియమించగా ముద్దాయి తరఫు ఉచితంగా కేసు వాదించారు. బొల్లాపల్లి మండలం సీతారామపురం తండాకు చెందిన వడితే సత్తా నాయక్ హత్య కేసులో ముద్దాయి కాగా తన తరఫున వాదించేందుకు న్యాయవాదిని నియమించే స్తోమత లేదని వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి సమక్షంలో అప్పీలు చేసుకోవడంతో వినుకొండ జడ్జి ముద్దాయి తరఫు వాదించేందుకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా పీవీ రమణారెడ్డిని అక్టోబర్ 27న నియమించారు. హత్య కేసులో ముద్దాయి సత్తా నాయక్‌కు బెయిల్ వేయగా జనవరి 12న నరసరావుపేట జిల్లా కోర్టులో బెయిల్ మంజూరైంది. అలాగే గతంలో వినుకొండ పట్టణంలోని మసీదు మాన్యానికి చెందిన రాపూరి నరసింహారావు అనే ముద్దాయి తరఫున జడ్జి ఆదేశాల మేరకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా వ్యవహరించి ముద్దాయికి ఉచితంగా కేసు వాదించారు. న్యాయవాదులను నియమించుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న ముద్దాయిలకు కోర్టు ఆదేశాలతో లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా ముద్దాయి తరుపున ఉచితంగా వ్యవహరిస్తూ సేవలు అందిస్తున్న పీవీ రమణారెడ్డిని పలువురు న్యాయవాదులు అభినందించారు.

వైసీపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : వైసీపీ నియోజకవర్గ ఎన్నికల కార్యాలయం శనివారం ప్రారంభమైంది. చిలకలూరిపేట పట్టణం లోని నరసరావుపేట రోడ్డు మార్గం పక్కన బ్యాంకు కాలనీ ప్రశాంతి వృద్ధాశ్రమం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని నియోజకవర్గ సమన్వ యకర్త మల్లెల రాజేష్‌నాయుడు సర్వమత ప్రార్థనలు నిర్వహించి ప్రారంభిం చారు. చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాల ఎంపీపీలు, జడ్పీటీ సీలు, పార్టీ పట్టణ, మూడు మండలాల అధ్యక్షులు, మునిసిపల్ వైస్‌ఛైర్మన్‌లు, కౌన్సిలర్‌లు, వార్డు ఇన్‌ఛార్జిలు, సొసైటీ ఛైర్మన్‌లు, జేసీఎస్ కన్వీనర్‌లు, వివిధ హోదాలలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చి కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని మల్లెల రాజేష్‌నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిలకలూరిపేట నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చే పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా నియోజకవర్గ ఎన్నికల కార్యాలయాన్ని సువిశాలమైన ప్రాంగణంలో ముస్తాబు చేశారు. వాహనాల పార్కింగ్ సౌకర్యంతోపాటు నాయకులు, కార్యకర్తలు వేచి ఉండేందుకు ప్రత్యేక గదులు, చలువ పందిర్లు ఏర్పాటు చేశారు.

తోట చంద్రయ్య వర్ధంతి



విశాలాంధ్ర-మాచర్ల : వైసీపీ పాలనలో బీసీల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. వైసీపీ మూకల దాడిలో రెండేళ్ల క్రితం దారుణంగా హత్యకు గురైన తోట చంద్ర య్య 2వ వర్ధంతిని టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. బ్రహ్మారెడ్డి చంద్రయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయ కుల ఆగడాలు ఎక్కువయ్యాయని, హత్యలకు సైతం వెనకాడటం లేదన్నారు. అన్యాయం జరిగిందంటూ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదుకు వెళ్ళిన వారిపైనే కేసులు నమోదు చేయడంలో అర్థం లేదన్నారు. పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తోట చంద్రయ్యను దారుణంగా హతమార్చడం దుర్మార్గం అన్నారు. చంద్రయ్య చనిపోతూ మాట్లాడిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ కార్యకర్తలందరూ ముందుకు నడవాలని కోరారు. ఎన్నికలు రానున్నాయని, ప్రతి కార్యకర్త అప్రమత్తతో పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.

జానపాడు వీరాంజనేయులు మృతి

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని ఎండ్రాయి-లేమల్లె మధ్య సుబ్బయ్య మట్టి క్వారీలో జానపాడు వీరాంజనేయులు(36) మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. క్వారీ చుట్టుపక్కల ఎలాంటి ప్రమాదకర హెచ్చరిక బోర్డు లేకపోవడం అతని మృతికి కారణమని సహా గొర్రెల కాపర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సీఐ ఏవీ బ్రహ్మం చేరుకుని ప్రమాదవశాత్తు జారిపడిన మృతదేహం కోసం విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పండుగ వేళ కళాకారుల జీవితాల్లో చిరునవ్వులు పూయాలి: రామకృష్ణ

విశాలాంధ్ర-అమరావతి : మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని న్యాయ పరిపాలన సాగాలని కళాకారులు, ఔత్సాహిక కళాకారులు, వృత్తి కళాకారులు హృదయాలలో చిరునవ్వులు పూయాలని ఆయా కుటుంబాలు యావత్తు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విరాజిల్లుతూ సంప్రదాయ సాంస్కృతిక నాటక కళా వైభవాలను ప్రజలకు అందిస్తూ ప్రజల హృదయాలలో స్థిరత్వాన్ని పదిలపరచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాలని పురస్కరించుకొని నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో విరాజిల్లాలని వారికి సంక్రాంతి శుభాకాంక్షలతో పాటు కళాభివందనాలు తెలియజేశారు.